విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 7, డిసెంబర్ 2025

భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉంది

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

విశాలాంధ్ర-గుంతకల్లు: భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడే పరిస్థితి కొనసాగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ దగ్గర అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిజగదీష్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ గత స్వాతంత్రం వచ్చినప్పుడు నుండి ఇప్పటివరకు భారతదేశం సర్వసభ్యతతో సమగ్రతతో ఐక్యతతో ముందుకు పోతుందని కానీ ఇటీవల కాలంలో ఆర్ఎస్ఎస్ కనుసన్నుల్లో కేంద్ర ప్రభుత్వం నడుస్తుందని కాబట్టి ఈరోజు అంబేద్కర్ ఆశయాలు ఆలోచనలు ఆయన రచించిన రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడే పరిస్థితిలో కొనసాగుతుందని మండిపడ్డారు. నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని నవరించాలని రాజ్యాంగంలో ఉన్నవి తీసివేసి కొత్త రాజ్యాంగం సృష్టించాలని బిజెపి యోచిస్తుందని మండిపడ్డారు. దేశంలో హిందువులు మైనార్టీలు మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తుందని మైనార్టీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా గుర్తించాలని ఎన్ఆర్సి చట్టం తెచ్చారని, మతోన్మాదులుతో పోరాడాలని లాల్ నిల్ ఏకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వీరభద్ర స్వామి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బిమహేష్, సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ మండల నాయకులు ఈశ్వరయ్య, సిపిఐ జన సేవాదళ్ రాష్ట్ర నాయకులు మురళి, సిపిఐ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు దాసరి శీను తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

విశాలాంధ్ర-శింగనమల: పుట్లూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ ఆఫీసు వద్ద అంబేద్కర్ చిత్రపటానికి సిపిఐ ఎ స్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలమాలలువేసి 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. బి.ఆర్ అంబేద్కర్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు, డి, పెద్దయ్య, నాగేశ్వరావులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్, బిఆర్ అంబేద్కర్ మన మధ్య లేకపోయినా భారత రాజ్యాంగం రూపంలో సజీవంగా ఉన్నారని, ఏదేవుడు,ఏదేవతలు మన తలరాతలు మార్చలేదని, అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు ఆయన రాసిన రాజ్యాంగమే ఈరోజు రక్షిస్తున్నదన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు,పెద్దన్న, వెంకటేష్, రాజు, మడుగు పల్లి రామాంజ నేయులు, భాస్కరెడ్డి, దేవరాజు, నారాయణ, వెంకటరాజు, నాగరాజు నారాయణస్వామి, మల్లి, టి.పవన్ పాల్గొన్నారు.

జాతికి నిత్య స్ఫూర్తి

విశాలాంధ్ర-అనంతపురము టౌన్: భారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు బడుగు బలహీన వర్గాల భాగ్య విధాత, యావత్ దేశానికి దిక్సూచి.. అంబేద్కర్ ఆశయాలు, వారి జీవితం ఆదర్శనీయమని కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సాంఘిక సంక్షేమ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆ మహనీయునికి సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంఘాల నాయకులు, సభ్యులతో కలిసి ఘన నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ అత్యున్నత భారత రాజ్యాంగం రచించి బడుగు బలహీన వర్గాలకు, అన్ని వర్గాల ప్రజలకు వారి హక్కుల పరిరక్షణకు, పాటించాల్సిన విధులు, ఆదేశ సూత్రాలు తదితరాలు అందులో పొందుపరచి అండగా మార్గదర్శకుల య్యారని తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వారిని చదువుకునే వయసులో తప్పక చదివించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారిణి ఖుష్బూ కొఠారి, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సాంఘీక సంక్షేమ శాఖ ఎఎస్డబ్ల్యూఓలు ఎస్. రామునాయక్, శ్రీనివాసులు, రామ్మోహన్ అధికారులు సిబ్బంది, సంఘ నాయకులు పాల్గొన్నారు.

దేశానికి దిక్సూచి

విశాలాంధ్ర- అనంతపురం టౌన్: యావత్ భారతదేశానికి అంబేద్కర్ ఒక దిక్సూచి అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి పేర్కొన్నారు. టీడీపీ కార్యాలయంలో అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,టీడీపీ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకనుగుణంగానే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బడుగు, బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారని అన్ని రంగాల్లో వారికి సముచిత స్థానం కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, చల్లా లక్ష్మిప్రసాద్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర -గుత్తి: సిపిఐ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సిపిఐ నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నో కులాలు మతాలు ప్రశాంతంగా జీవించడం జరుగుతుందంటే బాబా సాహెబ్ రాజ్యాంగం స్ఫూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రామదాసు పట్టణ కార్యదర్శి రాజు యాదవ్ ఏఐటీయూసీ ఆటో వర్క్స్ యూనియన్ నాయకులు ఆర్.బి రామాంజి రజాక్ నూరి మమ్మద్ నగదానిని రామంజి సీనియర్ నాయకులు షఫీ మహిళా సంఘం నాయకురాలు నూర్జహాన్ బెస్తగిరి శివకుమార్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

చేతి వృత్తిదారుల సమాఖ్య ఘన నివాళు

విశాలాంధ్ర-అనంతపురం: స్థానిక అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు డా, బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ, స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బంగారు భాష, నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు విశ్వబ్రాహ్మణ నాయకులు లక్ష్మీనారాయణ, గొర్ల మేకల పెంపకదారుల సంఘం నాయకులు రాము, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గంలో నివాళులర్పిస్తున్న కాలవ..

శెట్టూరు మండల కేంద్రంలో..

బొమ్మనహల్ మండల కేంద్రంలో..

పెద్దవడుగూరు మండల కేంద్రంలో..

నార్పల మండల కేంద్రంలో..

నార్పల మండల కేంద్రంలో..

గుంతకల్లులో..

రైతులకు న్యాయం చేయండి.. ఆత్మహత్యలు నివారించండి

విశాలాంధ్ర-ఎల్లనూరు (పుట్లూరు): పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామంలో ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన చిల్లా నాగలింగయ్య (46సం) కుటుంబాన్ని సిపిఐ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున, జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షుడు వి.టీ.రామాంజినేయులు పరామర్శించారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూనాగలింగయ్య తనకున్న 3 ఎకరాల భూమిలో, కౌలుకు 4ఎకరాల భూమిలో అరటి పంటను సాగు చేసి, అధిక వడ్డీలతో అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి పండించిన అరటి పంటకు సరైన గిట్టుబాటు ధర లేక ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరం అన్నారు. పంటలను సాగు చేసే రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం, రైతులను అధిక వడ్డీ అప్పుల పాలయ్యే పరిస్థితికి నెట్టివేయడం వంటి కారణాల వల్లే ఇటువంటి రైతుల ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. రైతు చిల్లా. నాగలింగయ్య కుటుంబానికి ప్రభుత్వం వెంటనే 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా మంజూరు చేసి, ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిదంగా, అరటి పంట సాగుచేసే రైతులకు కనీస మద్దతు ధర ప్రకటిచాలని, అధిక వడ్డీ అప్పులపై చర్యలు తీసుకుని రైతులకు రుణమాఫీ చేయాలని, ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యాన వాణిజ్య పంటలు సాగు చేయడానికి అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోయిన రైతులు ఎవరూ మనోధైర్యాన్ని కోల్పోరాదన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు మాట్లాడుతూ వాణిజ్య పంటలు సాగు చేయడానికి అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే జిల్లా కలెక్టర్ కార్యాలయాల ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకునే విధంగా, అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ బండి రామకృష్ణ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటీ రామాంజనేయులు, సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.రాము, జిల్లా నాయకులు మల్లెల శ్రీనివాసులు, రైతు సంఘం పుట్లూరు మండల అధ్యక్షుడు ఎం.గోపాలకృష్ణ, సిపిఐ నాయకులు పి. పూలరంగడు, రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి తలారి ఓబులయ్య, రైతు సంఘం ఉపాధ్యక్షులు పెద్ద ఓబులయ్య, బాధిత కుటుంబ సభ్యులు చిల్లా.నాగేశ్వరయ్య, రామాంజ నేయులు పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పంటలను రోడ్డుపై పడేస్తున్నారని రైతుల అరణ్య రోదనను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆరోపిం చారు. శనివారం స్థానిక వైసిపి పార్టీ కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిరులు కురిపించే పంటలు నేడు రైతన్న కంట కన్నీరు తెప్పిస్తుందని రైతన్నల ఆక్రందన కూటమి ప్రభుత్వానికి పట్టక పోవడం సిగ్గుచేటు'అని ఆయన ఘాటుగా విమర్శలు గుప్పించారు. అనంతపురం జిల్లాలో అరటి పంటకు గిట్టుబాటు ధర లేక నాగ లింగయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకున్నారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. అరటి పండించిన రైతులు ధర లేకపోవడంతో పంటను ట్రాక్టర్లతో దున్నేస్తున్నారు అన్నారు. పత్తి, కంది, మిరుప, మొక్కజొన్న ఏ పంటలకు కూడా గిట్టుబాటు ధర లేదని రైతులకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు. రైతుల సమస్యలను పక్కదారు పట్టించడానికి రైతన్న మీకోసం అనే కొత్త డ్రామాను చంద్రబాబు ప్రభుత్వం మొదలుపెట్టిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా స్పందన రాలేదని. కేవలం అధికార పార్టీ నాయకులు మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని తెలిపారు. గత రబీ సీజన్లో 100 శాతం రైతులు పప్పు శనగను సాగు చేసుకున్న తర్వాత సబ్సిడీ విత్తనాలన్నీ బ్లాక్ మార్కెట్కి తరలించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి ఏ ఒక్క కార్యక్రమాన్ని చేపట్టలేదు అన్నారు. యూరియా దొరకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు.

ప్రజా సమస్య పరిష్కారం కోసమే

విశాలాంధ్ర-తాడిపత్రి: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ అని ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సంజీవ్ నగర్లో ఉన్న జెసి నివాసంలో ఎమ్మెల్యే జెసి. అస్మిత్రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజానీకం తమ సమస్యలను వినతి పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కారమయ్యే సమస్యలను అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలలో దీర్ఘకాలికంగా ఉన్న ప్రజా సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి వాటిని త్వరగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రెవెన్యూ, పోలీస్, మండల పరిషత్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఆర్అండ్బి, హార్టికల్చర్, ఇరిగేషన్, మున్సిపల్ పాల్గొన్నారు.

బాలికల రక్షణకు శక్తి యాప్

విశాలాంధ్ర-అనంతపురం: విద్యార్థినుల భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచం శక్తి యాప్ బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి యాప్ ఆవశ్యకత, వినియోగం గురించి అనంతపురం మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి మహబూబ్బాషా పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పారామెడికల్ విద్యార్థినులకు శక్తి యాప్ మీద అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి డిఎస్పి మాట్లాడుతూ... మహిళలు చిన్నారులపై జరిగే నేరాలు సైబర్ మోసాలపై డయల్ 100,112, చైల్డ్ లైన్ 1098, గృహహింస 181, మహిళల వేధింపులు 1091, సైబర్ టోల్ ఫ్రీ 1930, సైబర్ మిత్ర సంబంధిత పోలీసు వారిని తక్షణమే సంప్రదించి పోలీస్ వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చంద్రబాబూ.. గంగిరెద్దులా తలూపొద్దు..!

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకునే విషయంలో కేంద్రంతో పోరాడాల్సిన చంద్రబాబు ఇక్కడి ప్రజలు, రైతులను పణంగా పెట్టి తన పాత కేసులను మాఫీ చేసుకుంటున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కేంద్రంలో ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం ఉందంటే అది ఇక్కడి ఎంపీల వల్లేనని గుర్తు చేశారు. ఒక్క వార్నింగ్ ఇస్తే కేంద్రం దిగి వస్తుంది.కానీ చంద్రబాబు మాత్రం తన స్వప్రయోజనాల కోసం కేంద్రం వద్ద గంగిరెద్దులా తలూపుతున్నారని మండిపడ్డారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పుట్లూరు మండలం ఎల్లుట్లలో అరటి రైతు నాగలింగం ఆత్మహత్య ఘటనను వైసీపీ శవరాజకీయాల కోసం వాడుకుంటోందని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలను అనంత వెంకటరామిరెడ్డి తప్పు పట్టారు. బాధిత కుటుంబానికి ఆత్మస్థైర్యం ఇవ్వడంతో పాటు రైతాంగానికి తోడుగా ఉంటామని చెప్పడం కోసమే తాము ఎల్లుట్లకు వెళ్లామన్నారు. రైతులను ఆదుకోవాలని కోరితే శవ రాజకీయాలు చేస్తున్నామని మంత్రి వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు. కూటమి ప్రభుత్వ ఉదాసీనత, అసమర్థ విధానాల వల్లే రైతులు శవాలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టానికి విరుద్ధంగా రైతు నాగలింగం మృతదేహానికి తెల్లవారుజామునే పోస్టుమార్టం చేసి గ్రామానికి ఎందుకు తీసుకెళ్లాల్సి వచ్చిందని ప్రశ్నించారు. కనీసం బంధుమిత్రులందరూ వచ్చే అవకాశం కూడా లేకుండా పోలీస్ బందోబస్తు మధ్య అంత్యక్రియలు పూర్తి చేయించారని మండిపడ్డారు. రైతు వద్ద పంటలకు మద్దతు ధరలు లేవని, కానీ మార్కెట్లో వినియోగదారులు మాత్రం అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు.

డ్వాక్రా సంఘ సభ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

విశాలాంధ్ర-రాప్తాడు: డ్వాక్రా సంఘ సభ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమని డీఆర్డీఏ వెలుగు పీడీ శైలజ అన్నారు. రాప్తాడు వెలుగు కార్యాలయంలో శనివారం కణేకల్, పెద్దపప్పూరు, తాడిపత్రి, పుట్లూరు, రాయదుర్గం, బుక్కరాయసముద్రం, నార్పల, రాప్తాడు, మరియు అనంతపురం 9 మండలాలకు సంబందించిన ఏపీఎంలు, ఎల్.సి., సీసీ, ఎంఎస్.ఏలు నాలుగు రోజులు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న తర్వాత సంఘ సభ్యులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి సభ్యురాలుకు వివిధ జీవనోపాదులు కల్పించడం, వ్యవసాయం పాడి పంట, ప్రతి ఒక్కరికి విద్య అందే విధంగా అవగాహన కల్పించడం, ఆరోగ్య విషయాలపై ఎప్పటికప్పుడు సంఘాలు చర్చించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. శిక్షణ తీసుకున్న తర్వాత అది సఫలీకృతం కావాలంటే సంఘ సభ్యుల జీవన విధానంలో సమూలమైన మార్పులు తీసుకురావాలని కోరారు. జీవనోపాదుల డీపీఎం గంగాధర్ మాట్లాడుతూ స్థిరమైన జీవనోపాధులు కల్పించే విషయంలో ఎన్నో రకాల అవకాశాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయనే విషయాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేసి సుస్థిరమైన జీవనోపాదులు పెంపొందించే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సనల్ ఐబీ రాజ్యలక్ష్మి, అరుణ కుమారి, మంజుల, రాప్తాడు ఏపీఎం సునీత పాల్గొన్నారు.

వంద రోజుల కార్యాచరణ

విశాలాంధ్ర-గుత్తి: ప్రభుత్వ పాఠశాలలలో వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించే పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు శనివారం నుంచి వందరోజుల కార్యాచరణ నిర్వహించనున్నట్లు గుత్తి మండల విద్యాధికారి రవి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్ క్లాస్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈఏడాది ప్రభుత్వం కొత్తగా షైనింగ్ స్టార్ రైసింగ్ స్టార్ అని ప్రవేశపెట్టడం జరిగిందని, షైనింగ్ స్టార్లు ఏ,బి గ్రూప్లో ఉన్న విద్యార్థులను, అలాగే రైజింగ్ స్టార్లు సి,డి గ్రూపులలో ఉన్న విద్యార్థులను గుర్తించి పురోగతి పెంచుతామన్నారు

PV KRISHNA KISHORE DEGREE & PG COLLEGE
(Affiliated to S.K. University)
Opp: RTC Bus Stand, Anantapuramu.
Web: www.pvkkdpgc.in
(A Non-Minority Institution)
PGCET-2025 SPOT ADMISSIONS (2025-2026)
PGCET Spot admissions for leftover vacancies along with EWS in PG Courses will be held on 8th and 9th December 2025 in the college office. Interested students may attend with all original certificates along with necessary fee. The admissions will be made as per the APSCHE guidelines.
PG COURSES : Botany, Bio Chemistry, Computer Science,Mathematics, Physics, Organic Chemistry, Zoology, M.Com., (General & Professional), Economics, English, Telugu, Social Work.
Eligibility:
1) The candidates who have not taken admission at any college.
2) PGCET-2025 qualified or candidates who secured 50% or above (OC) and 45% or above (BC/SC/ST) in 3 year Degree and its equivalent examinations.
Contact: 8328406198, 08554-232268
88866 30037
Sd/-Principal

కాంప్లెక్స్ పునరుద్ధరణకు చర్యలు

విశాలాంధ్ర-యాడికి : తాడిపత్రి పట్టణంలో ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి నిర్వహించిన ప్రజా దర్బార్లో శనివారం యాడికి యువకులు పంచాయతీ కాంప్లెక్స్ సమస్యను ప్రస్తావించారు. 2018లో మాజీ శాసనసభ్యులు జె.సి. ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్పర్శ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్మించిన ఆధునిక పంచాయతీ కాంప్లెక్స్ కోర్టు వివాదాల కారణంగా ఇప్పటివరకు వినియోగంలోకి రాలేదని తెలిపారు. అయితే అందులోని కొన్ని షాపులు కోర్టు ఆదేశాలు పట్టించుకోకుండా వ్యక్తిగత వినియోగంలో ఉన్నాయని యువకులు పేర్కొన్నారు. కాంప్లెక్స్ పూర్తిస్థాయిలో వినియోగంలోకి వస్తే పంచాయతీకి సంవత్సరానికి 8 నుండి 10 లక్షల వరకు ఆదాయం కలిగే అవకాశముందని, గత ఏడు సంవత్సరాల్లో 50 నుండి 70 లక్షల వరకు ఆదాయం నష్టపోయిందని వివరించారు. వారి వినతిపై ఎంఎల్ఏ జె.సి.అస్మిత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, కోర్టు వివాదాన్ని చర్చల ద్వారా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకొని, పంచాయతీ కాంప్లెక్సను వినియోగంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెల్ పాయింట్ చాంద్ భాష, ఫైబర్ చందు, అచ్చుకట్ల భాష, ఫిరోజ్ బాషా, కోటవీధి సేక్ష, బోయపాండు, చిట్టెము చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట.శనివారం భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని ధర్నా నిర్వహించారు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులు పట్ల నిర్లక్ష్యం వహిస్తోందన్నారు కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం ఐఎఫ్టియు కార్మిక సంఘాల సమైక్య జిల్లా కమిటీ సభ్యులు ఎర్రి స్వామి రాయుడు రామకృష్ణ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ర్యాంకింగ్ కీలకం

విశాలాంధ్ర-జేఎస్టీయూఏ: ఉన్నత ప్రమాణాలకు, పరిశోధనాత్మక, విద్యా బోధనకు నిలయంగా ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ కీలకపాత్ర పోషిస్తాయని ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఆచార్య విజయ భాస్కర్, జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. ఆచార్య ఎస్.కృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం జేఎస్టీయూ ఏ విశ్వ విద్యాలయంలోని ఆర్య బట్టా ఆడిటోరియంలో స్ట్రాటజిక్ రోడ్మ్యాప్ ఫర్ ఇంప్రూవింగ్ ఎన్ఐఆర్ఎఫ్ అనే అంశంపై అవగాహన సదస్సు .2026. నిర్వహించారు.

ఎస్టియు నగర కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: అనంతపురం నగర ఎస్టియు కమిటీ ఏకగ్రీవ ఎన్నికయింది. నగర అధ్యక్షులుగా నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా మల్లికార్జున, ఆర్థిక కార్యదర్శిగా నాగభూషణం మరో తొమ్మిది మందిని జిల్లా కౌన్సిలర్లుగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ పని భూషణ్ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలని నగరపాలక పురపాలక పాఠశాలలకు అర్బన్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ను కేటాయించాలని పురపాలక నగరపాలక ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజెస్ నో అర్హత కలిగిన శరణువేదు ఉపాధ్యాయులను పదోన్నతి కల్పించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో నగర నాయకులు జనార్ధన్, జయరాం, నాయుడు, జనార్ధన్, విరుపాక్షి గౌడ్, ప్రభాకర్, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

SRI VANI DEGREE AND PG COLLEGE
(Affiliated to Sri Krishnadevaraya University, Anantapuram)
N.H. 44, Kakkalapalli Cross, Near Sakshi Press,
ANANTAPURAMU - 515002 (A.P.), Ph:9014037277

ADMISSION NOTIFICATION FOR SPOT ADMISSIONS & CATEGORY 'B' SEATS
Applications are invited from eligible candidates for the Academic Year 2025-26 for admission into First Year PG programs under Spot Admissions and Category 'B' seats.
Issue of Applications: From 08-12-2025 onwards
Last Date for Submission: 12-12-2025

VACANCY POSITION

Branch Name	SPOT	CAT-B
M.A. Social Work	32	12
M.Com (Professional)	32	12
M.Sc. Biochemistry	23	09
M.Sc. Computer Science	30	12

Eligibility: as per the guidelines issued by APSCHE
Interested candidates may contact the college office during working hours for application forms and further detail

రాజశేఖర్ రెడ్డి విగ్రహం చేతిని ధ్వంసం చేసిన నిందితుడి అరెస్టు

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ పోలీసు స్టేషన్ పరిధిలో కనేకల్ టౌన్ లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం కుడి అరచేతిని పాక్షికంగా ధ్వంసం చేసిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు శుక్రవారం సాయంత్రము సుమారు 6.45 గంటల సమయంలో కనేకల్ టౌన్ లో మెయిన్ రోడ్డు లో ఆర్టిసి బస్ స్టాండ్ వద్ద ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం కుడి అరచేతిని కనేకల్ మండలము కలేకుర్తి గ్రామానికి చెందిన బోయ ధనుంజయ్య ధనుంజయ(31) మద్యం త్రాగి మాజీ సీఎం విగ్రహాన్ని రాయి తో కొట్టగా విగ్రహం కుడి అరచేయి పాక్షికంగా డ్యామేజి అయినందున కనేకల్ మండల వైసీపీ కన్వీనర్ పాటిల్ బ్రాంహానంద రెడ్డి ఫిర్యాదు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం సాయంత్రం సదరు విగ్రహం దగ్గర బోయ ధనుంజయ్య అను వ్యక్తి మద్యం త్రాగి ఉండి, కనేకల్ టౌన్ కు చెందిన వ్యక్తితో మాట్లాడుతూ, ఇద్దరి మధ్య మాటమాట పెరిగి, గొడవ ప్రారంభం కాగా, సదరు వ్యక్తి పక్కనే ఉన్న విగ్రహంను చూస్తూ తనతో మాట్లాడినందున ఉద్రేకం చెందిన బోయ ధనుంజయ్య ఒక్కసారిగా పక్కనే పడిఉన్న రాయి తీసుకొని విగ్రహంను రాయి తో కొట్టగా విగ్రహం కుడి అరచేయి పాక్షికంగా విరిగినది. శనివారం అతడిని అరెస్టు చేశామని ఎస్ఐ నాగమధు తెలిపారు.

మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

మెగా చెక్కులను పంపిణీ చేసిన మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ లోని మంత్రి క్యాంప్ కార్యాల యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో మంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వయం సహాయక సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్ లని పరిశీలించారు. గ్రామీణ మహిళల అభివృద్ధిలో స్వయంస హాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, మహిళల సామాజిక-ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలు కొనసాగిస్తుందని స్పష్టంచేశారు. మహిళల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పరిగణిస్తుందని, హామీ ఇచ్చారు.శ్రీనిధి రుణం కింద 1974 సభ్యులకు మొత్తం రూ. 18 కోట్లు 6 లక్షల చెక్కులు పంపిణీ చేశారు.సామాజిక పెట్టుబడి ఉన్నతి బ్యాంక్ లింకేజ్ ద్వారా 1413 మందికి రూ. 138.46 కోట్లు విడుదల అయ్యాయి. సీడ్ క్యాపిటల్ పథకం క్రింద 141 మందికి రూ.55.10 లక్షలు చెల్లించబడింది.రైతు ఉత్పత్తి దారులకు రూ. 1 కోటి 3 లక్షల 94 వేల రూపాయల సహాయం అందించ బడగా, ఓఎస్ఎస్‌సి ఎఫ్ పథకం క్రింద 49 లబ్ధిదారులకు రూ.24.50 లక్షలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ నరసయ్య, సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు జిల్లా మండల స్థాయి అధికారులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

హోంగార్డుల పాత్ర కీలకం...

ఘనంగా 63వ హోంగార్డుల దినోత్సవం :- ఎస్పీ

విశాలాంధ్ర-పుట్టపర్తి: పోలీస్ శాఖలో హోంగార్డుల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో హోంగార్డుల 63వ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హోంగార్డులు పరేడ్ నిర్వహించి ఎస్పీకి గౌరవ వందనం చేశారు. అనంతరం విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హోంగార్డులకు ఎస్పి ప్రశంసా పత్రంతోపాటు బహుమతులను ఐడి కార్డులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో హోం గార్డుల పాత్ర కీలకమన్నారు. వారు పోలీసులతో పాటు పోటీగా పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఫిట్నెస్ కలిగి ఉండి తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలన్నారు. విధులలో చక్కగా పనిచేస్తున్నారని, పోలీసులకు ధీటుగా పనిచేయడం అభినందనీయం అన్నారు. హోం గార్డుల దినోత్సవం పురస్కరిం చుకొని నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన వారికి అప్రిషియేషన్ సర్టిఫికెట్లతో పాటు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, సీఐ శివాంజనేయులు, ఆర్ఐలు వలి, మహేష్, ఆర్ ఎస్సై ప్రసాద్, ఏఆర్ ఏఎస్ఐ శ్రీరాములు, హోంగార్డ్ ఇంచార్జ్ రామాంజనేయులు, హోం గార్డు సిబ్బంది ఉన్నారు.

స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన పొందండి

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దిలీప్ కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషంట్లకి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దిలీప్ కుమార్ అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూఈ వ్యాధి రికెట్ సియా అనే బ్యాక్టీరియా ద్వారా వచ్చునని ఈ బ్యాక్టీరియా మైట్స్ అనగా పిడుదులు, చిడుములు వంటి వాటిలోఉండునని తెలియజేశారు. రికెట్సియా బ్యాక్టీరియా ఉన్న మైట్స్ మనిషిని కుట్టినప్పుడు కుట్టిన పది రోజుల్లో ఈ వ్యాధి సోకుతుందన్నారు. ఈ వ్యాధి మనిషి నుంచి మనిషికి వ్యాపించదని తెలియజేశారు. ఈ వ్యాధి వచ్చినప్పుడు తీవ్రమైన తలనొప్పి ,జ్వరము, తీవ్రమైన ఒళ్ళు నొప్పులు, శరీరంపై దద్దుర్లు, మైట్స్ కుట్టిన చోట నొక్కబడినట్లు ఎర్రటి పుండు ఏర్పడి నల్లటి పెచ్చులతో కూడి ఉండును అని తెలిపారు. ఈ వ్యాధిని రక్తపరీక్ష చేయడం ద్వారా గుర్తించ వచ్చునని తెలియజేశారు. ఈ వ్యాధికి సంబంధించి అన్ని గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స ఉచితంగా లభించు నని తెలియజేశారు. అలాగే ఎలుకలు,చుంచు ఎలుకలు సంచరించే ప్రాంతములను మూసివేయాలని, అలాగే పొలాల్లో గడ్డి కోయు వారు చేతులకు, కాళ్ళకి రబ్బర్ చెప్పులు, గ్లౌజెస్ ధరించడం ద్వారా మైట్స్ కాటు నుంచి రక్షణ పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా. అంబేద్కర్ జయంతి

లేపాక్షిలో..

హిందూపురంలో..

నంబులపూలకుంటలో..

నల్లమాడలో..

అగళిలో..

విశాలాంధ్ర-కదిరి: సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 69వ జయంతిని నిర్వహించారు. బస్ స్టాండ్ సమీపంలోని అంబేద్కర్. విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికీ చేసిన సేవలను గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మధు నాయక్,సీపీఐ డివిజన్ కార్యదర్శి నల్లజోడు పవన్, ఆదినారాయణ, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-పుట్టపర్తి: కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని మాజీ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటల రమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రజల వద్దకు వెళ్లి రైతన్న మీకోసం అనే కార్యక్రమం నిర్వహించి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్, సబ్సిడీలు, ఎరువులు తగ్గించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వైయస్సార్సీపి అధికారంలో వ్యవసాయం అంటే పండుగ రీతిలో ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తెచ్చి రైతులకు అండగా గెలిచిందన్నారు. జిల్లాలో ఉద్యానవన పంటలు మామిడి, దానిమ్మ, చీని, ఒక్క, టమోటా , కూరగాయలు , ఎన్ని రకములైన పంటలు జిల్లాలో విరివిగా పండుతాయన్నారు .గతంలో కోవిడ్ సమయంలో రైతులకు ప్రీమియం ఉచితం గా ప్రభుత్వమే చెల్లించినదన్నారు .ఇన్సూరెన్స్ రైతులతో కట్టించుకున్న కేంద్ర ప్రభుత్వ వాటా చెల్లించిందనీ,రాష్ట్ర ప్రభుత్వం వాటి ఇంతవరకు చెల్లించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రావలసిన వాటా వెంటనే మంజూరు చేయాల న్నారు. రైతుకు కావలసిన యూరియా కూడా సరఫరా చేయలేని దుర్భర విచిత్రలో కుటుంబ ప్రభుత్వం ఉందన్నారు.వైయస్ఆర్ ప్రభుత్వంలో ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి,విత్తనం నుంచి పంట పండేదాకా రైతుకు భరోసా ఇచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆర్బికేలు సరిగా పనిచేసిన దాఖలాలు లేవన్నారు. మంచి వంగడాలకు పరీక్ష చేసి రైతులకు సరఫరా చేసి, 500 మెట్రికుటనులు 1000 మెట్రిక్ టన్నులు సామర్థ్యం గల గోదాములు, జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు.

హంద్రీనీవా కాలువలో యువతి మృతదేహం

విశాలాంధ్ర-లేపాక్షి: మండలం పరిధిలోని మామిడి మాకులపల్లి గ్రామం సమీపంలో వున్న హంద్రీనీవా కాలువలో యువతి మృతదేహంను స్థానికులు గుర్తించారు .ఈ విషయంను స్థానిక పోలీసు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిలమత్తూరు మండలం బ్రహ్మేశ్వరంపల్లి గ్రామానికి సుప్రియ(20) అనే యువతి బట్టలు ఉతకడానికి సమీపంలోని హంద్రీనీవా కాలువ వద్దకు వెళ్లిందన్నారు. అయితే బట్టలు ఉతుకుతున్న సమయంలో కాలుజారీ కాలువలో పడి నీటి ప్రవాహంలో లేపాక్షి మండలం మామిడిమాకులపల్లి గ్రామం సమీపంలోని హంద్రీనీవా కాలువలో ఉన్న ఓ చెట్టుకు తగులుకుని మృతి చెందిందన్నారు. ఈ విషయంను స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి వెళ్లి శవంను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర-ధర్మవరం: అక్రమంగా మద్యమును విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తెలి పారు. శనివారం ధర్మవరం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని అన్ని రికార్డులను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాక మద్యం కానీ నాటు సారా కానీ బెల్టు షాపులు కానీ అక్రమంగా విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఎక్సైజ్ ఏపీ సురక్ష యాప్ ద్వారా ప్రతి షాపులో స్కాన్ చేసి అమ్మకాలు జరిగే విధంగా చూడాలని తరచుగా బెల్ట్ షాపులుపై దాడులు నిర్వహించి బైండోవర్ కేసులు నమోదు చేయాలి అని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఫోర్సుమెంట్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిడెంట్ శ్రీరామ్, ఎక్సైజ్ సీఐ చంద్రమణి, ఎస్సై నాగరాజు, ఎస్సై చాంద్ బాషా పాల్గొన్నారు.

విద్యార్థులకు మోడల్ పేపర్స్ వితరణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని స్థానిక శాంతినగర్ , హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న 52 మంది విద్యార్థులకు స్థానిక పాఠశాల టీచర్స్ విజయ్ కుమార్, మహేశ్వర్ రెడ్డి, బాబ్జాన్ , మల్లికార్జున రెడ్డి, ఆర్థిక సహకారంతో పదవ తరగతి మోడల్ పేపర్లలో విద్యార్థులకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.ఉమాపతి మాట్లాడుతూ యూ.టి.ఎఫ్. 10 వతరగతి విద్యార్థుల కోసం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తయారు చేసిన మోడల్ పేపర్స్ ను 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో క్రమం తప్ప కుండా చదివించి మంచి మార్కులు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. వెనుకబడ్డ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్థానిక ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

హోరా హోరీగా క్రికెట్ మ్యాచ్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆర్డీటీ క్రీడా మైదానంలో హోరాహోరీగా ధర్మవరం బాలికలు, హిందూపురం బాలికల మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగింది కోచ్ రాజశేఖర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూపురం జట్టు టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది అని, ధర్మవరం జట్టు 30 ఓవర్లలో 261/2 స్కోర్ చేసిందన్నారు.ధర్మవరం బ్యాటింగ్‌లో ఆర్ హస్మిత 111 బంతుల్లో 114 పరుగులు, కె .బృంద 49 బంతుల్లో 54 పరుగులు చేసి రిప్లయ్‌గా, హిందూపురం 73 పరుగులకు ఆలౌట్ కాగా ధర్మవరం బౌలర్లలో జి తనుజ 5 వికెట్లు, జి సాయి జ్యోతి 2 వికెట్లు చేశారన్నారు. ఇక జె.గోపి చందన 2 వికెట్లు తీశారు అని తెలిపారు. సంధా రాఘవ కార్యవర్గ బృందం ధర్మవరం, హిందూపురం క్రీడాకారులు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసారు అని తెలిపారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఆర్ హస్మితకు బూట్లను బహూకరించారు అని తెలిపారు. ఆర్డీటీ ఏరియా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు , క్రికెట్ కోచ్ రాజశేఖర్, సంద రాఘవ జట్లను అభినందించారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర -పరిగి : హిందూపురం దేవరపల్లి రైల్వే స్టేషన్ మధ్యలో కిరికిరా ఇండస్ట్రియల్ ప్రాంతంలో పరిగి మండలం మోద గ్రామానికి చెందిన బోయ నారాయణప్ప ఆంజనేయులు70 తండ్రి ఆంజనేయులు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. టీబీ వ్యాధితో ఇతను బాధపడుతూ తిరుపతి అనంతపురం హిందూపురంలలో కుటుంబ సభ్యులు చేయించినారు. ఇతనికి భార్య ఆదిలక్ష్మమ్మ, కొడుకు గణేష్ ఉన్నారు. గూడ్స్ డ్రైవర్ ఇచ్చిన సమాచారం మేరకు హిందూపురం రైల్వే పోలీసు వారు నేర స్థలాన్ని సందర్శించి నేర స్థలంలో కీప్యాడ్ మొబైల్ ఫోన్ ఆధారంగా మృతుని కూతురు భార్య కొడుకులకు రక్త బంధువులకు సమాచారం ఇచ్చినందున వారు వచ్చి గుర్తించారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రూ.40 వేల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-తలుపుల: కదిరి నియోజకవర్గం కదిరిలోని నిజాంవలి కాలనీ నందు నివాసముండే పఠాన్ నవీద్ కుమార్తె సభా ఖానం గోల్డ్ స్పోర్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా భారత జట్టుకు ఎంపికైన సందర్భంగా పూణె ట్రైనింగ్ నిమిత్తం పూణే నుండి నేపాల్‌కు వెళ్ళగా అక్కడ ఫీజు కొరకు వైయస్సార్సీపి తలుపుల మండల కన్వీనర్ డీకే బాబును ఆర్థిక సహాయం చెయ్యమని కోరగా వెంటనే స్పందించి సభా ఖానంకు వైసీపీ తలుపుల మండల కన్వీనర్ డీకే బాబు 40 వేల రూపాయలు అందించారు. డీకే బాబుకు సభా ముఖంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయతీ భవనానికి భూమి పూజ

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని తిమ్మమ్మ మర్రిమాను గ్రామంలో శనివారం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎంపీడీవో పార్థసారథి భూమి పూజ చేశారు. ఎంపీడీవో పార్థసారథి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా 36 లక్షల రూపాయల వ్యయంతో ఉపాధి హామీ నిధుల ద్వారా నూతన పంచాయతీ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. నిర్మాణం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సమయానికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. కొత్త భవనం అందుబాటులోకి రావడంతో గ్రామస్థులకు పంచాయతీ సేవలు మరింత సులభతరం కానున్నాయని అన్నారు. సర్పంచ్ విష్ణుమూర్తి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రతి ఇంటి వ్యక్తి భాగస్వామ్యాన్ని కోరారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు చౌదరి, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, డీలర్ నారాయణ స్వామి, గ్రామ పంచాయతీ సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేలను వేగవంతంగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర-గాండ్లపెంట : మలమీదపల్లి, సోమయాజుపల్లి గ్రామ సచివాలయాలను ఎంపీడీవో రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, దస్త్రాలు, సిబ్బంది పనితీరును ఆయన సమగ్రంగా పరిశీలించారు.ప్రభుత్వం చేపట్టిన వివిధ సర్వేలను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామ ప్రజలకు చేరువగా, పారదర్శకంగా సేవలందించడం ప్రతి సచివాలయ సిబ్బంది కర్తవ్యం అని రామకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో (గ్రామ-వార్డు సచివాలయ వ్యవస్థ) పద్మనాభ రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పది పరీక్షలకు సన్నద్ధం కావాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు : పదవ తరగతి విద్యార్థులు మార్చిలో జరిగే పరీక్షలకు ఇప్పటినుండి ప్రణాళికబద్ధంగా సన్నద్ధం కావాలని. డీఈవో కృష్ణప్ప, తెలిపారు. కొత్త చెరువులోనే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక బద్ధంగా చదువుకోవడానికి స్టడీ అవర్స్‌ను నిర్వహిస్తున్నందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా తప్పనిసరిగా హాజరు అవ్వాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్టడీ అవర్స్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఉపాధ్యాయులు సబ్జెక్టు వారీగా విద్యార్థులకు బోధించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ జైచంద్ర, సోమశేఖర్ నాయుడు, హెచ్ఎం గోపాల్ పాల్గొన్నారు.

మృతుని కుమార్తెలకు ఆర్థిక సాయం అందించిన పాత్రికేయులు

విశాలాంధ్ర-పరిగి : పరిగి మండలకేంద్రంలో నివసిస్తున్న బజంత్రి గోపాల్(45) శనివారం తెల్లవారుజామున గుండె పోటు తో అకస్మాత్తుగా మరణించాడు. అయితే 8 ఏళ్ల క్రితం ఆయన భార్య కూడా ఈ లోకాన్ని వదిలి వెళ్ళిపోయారు. అప్పటి నుంచి తమకున్న ఇద్దరు కుమార్తెలకు తల్లి దూరం కావడంతో, అన్నీ తానై ఆలనా పాలనా చూస్తున్న గోపాల్ అకస్మాత్తుగా చనిపోవడంతో, పిల్లలు దిక్కులేని వారయ్యారు. సమాచారం తెలుసుకున్న మండల పాత్రికేయ మిత్ర బృందం వారి ఇంటికి వెళ్లి, వారికి తమ వంతు ఆర్థిక సాయం అందించారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా, మేము తోడు ఉంటామని మృతుని కుమార్తెలకు భరోసా ఇచ్చారు. ఇదే స్ఫూర్తితో ఎవరైనా దయగల హృదయం గలవారు ముందుకొచ్చి వారికి అవసరమైన సహాయం అందించగలరని పాత్రికేయులు విన్నవించుకున్నారు.

11న వాజ్‌పేయి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-ధర్మవరం: భారతరత్న, మాజీ ప్రధానమంత్రి, అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహ ప్రతిష' కార్యక్రమం డిసెంబర్ 11వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ధర్మవరం పట్టణంలోని కాలేజీ సర్కిల్ వద్ద నిర్వహించబడనున్నట్లు మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. వాజ్‌పేయి గారి సేవలు, సమగ్ర భారత నిర్మాణానికి చేసిన కృషి, దేశ రాజకీయాలకు అందించిన విలువలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 2087 మంది పదో తరగతి విద్యార్థినులకు ఉచిత సైకిల్ పంపిణీ కూడా అదే వేదికపై జరగనున్నట్లు వెల్లడించారు ముఖ్య అతిథులుగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు.నియోజకవర్గంలోని ఎన్డీఏ కూటమి నాయకులు, ఎన్డీఏ కార్యకర్తలు అందరూ స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు

సచివాలయాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కొత్తచెరువు : మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి ,మైల్ సముద్రం గ్రామ, సచివాలయాలను. ఎంపీడీవో నటరాజు, ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సచివాలయాల్లో రికార్డులను పరిశీలించి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరై ప్రజల సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలన్నారు. డ్యూటీలకు సక్రమంగా హాజరు కాని వారిపై కఠిన చర్యలు తప్పన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సాదిక్ అలీ, పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ చేసిన డీఎస్పీ

విశాలాంధ్ర-తలుపుల: ఎస్పీ ఉత్తర్వుల మేరకు కదిరి డీఎస్పీ శివ నారాయణస్వామి సంవత్సర తనిఖీ లో భాగంగా తలుపుల పోలీస్ స్టేషన్ కు వచ్చి 3 సంవత్సరాలలో నమోదైన కేసులను చెక్ చేసి మర్డర్ కేసులను, దొంగతనం కేసులలోని ముద్దాయిలను పట్టుకొని వారిపై త్వరగా ఛార్జ్ షీట్ ఫైల్ చేసి వారికి శిక్ష పడేటట్లు దర్యాప్తు చేయాలని తలుపుల ఎస్సైకు తెలియజేశారు. అనంతరం స్టేషన్ కు సంబంధించిన రికార్డ్స్ చెక్ చేశారు. మండలంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా పోలీసింగ్ చేయాలని ఎస్సై నరసింహుడుకు సూచనలు తెలియజేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఎదురుగా గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బసవరాజ్, నిర్వహకులు రమేష్ బాబు పేర్కొన్నారు. అమరాపురం వైద్య ఆరోగ్య మైత్రి కూటమి వారిచే కంటి వ్యాధి నిపుణులు శ్రీసాయి కృష్ణ నేత్రాలయం హిందూపురం డాక్టర్ కృష్ణ మోహన్ జింక వీరిచే ఉచిత కంటి ఆపరేషన్ చేస్తామని, ఆధార్ కార్డ్, ఒరిజినల్ ఆరోగ్యశ్రీ కార్డు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తేవాలని కోరారు.

ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కదిరి: కూటమి ఐక్యతే రాష్ట్ర పురోగతికి నాడి అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శనివారం కౌలేపల్లి,జోగన్న పేట సమీపంలో నేషనల్ హైవే ఫ్లై ఓవర్ బ్రిడ్జిలను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రెండు ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు మంజూరు అయ్యాయని తెలిపారు.గడిచిన 5సంవత్సరాల కాలంలో వైసిపి ప్రభుత్వంలో పూర్తి చేయలేకపోయారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 18నెలల కాలంలోనే సమస్యలను పరిష్కరించా రని పేర్కొన్నారు.ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కోటి సంతకాల పుస్తకాల సమర్పణ

విశాలాంధ్ర-హిందూపురం : వైసీపీ కార్యాలయంలో శనివారం సీనియర్ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డిని, హిందూపురం పట్టణంలోని 12వ వార్డుకు సంబంధించి వార్డు ఇంచార్జ్ సహేరా భాను, హిందూపురం రూరల్ మండలం చౌలూరు గ్రామానికి చెందిన సర్పంచ్ నంజప్ప, నాయకులు లోకేష్ రెడ్డి కోటి సంతకాల పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శివశంకర్ రెడ్డి, కౌన్సిలర్లు గుడ్డం దాదు, లక్ష్మీ మహేష్ గౌడ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మోహన్, మాజీ సర్పంచ్‌రాజు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-రొళ్ల: కొడగారిగుట్ట గ్రామంలో ఓకే కుటుంబానికి చెందిన 9 మంది వైసీపీ కార్యకర్తలు శుక్రవారం సాయంత్రం మడకశిర పట్టణంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం మేమందరం సమిష్టిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురు మూర్తి, టీడీపీ మండల కన్వీనర్ జీ.కే ఈరన్న,ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, సింగల్ విండో డైరెక్టర్ భరత్,క్లస్టర్ ఇంచార్జ్ కొత్తపాళ్యం మంజునాథ్, కొ-క్లస్టర్ ఇంచార్జ్ మారుతి ప్రసాద్, పంచాయతీ అధ్యక్షులు దొడ్డిరప్ప పాల్గొన్నారు...

రూ. 26లక్షలు మోసం.. ముగ్గురిపై కేసు నమోదు..

విశాలాంధ్ర-కదిరి: 26లక్షలు మోసం చేశారని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ నారాయణ రెడ్డి తెలిపారు.కదిరి టౌన్, కుటాగుల్ల గ్రామం చర్చి వీధిలో ఉండే డా.మోడపు నారాయణరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2012వ సంవత్సరంలో టౌన్ దేవళము బజారుకు చెందిన జయం సురేష్ బాబు, తమ్మిశెట్టి రమేష్, మచ్చ సురేష్ కుమార్ కలిసి తన వద్ద పట్టణంలోని సర్వే నెంబర్ 93లో 1-62 సెంట్లు స్థలం తమదేనని నమ్మించి రూ.26 లక్షలకు బేరం కుదిర్చుకొని విక్రయ అగ్రిమెంటు చేసుకుని డబ్బులు తీసుకున్నారని, స్థలం రిజిస్ట్రేషన్ చేయించలేదని, స్థలాన్ని అమ్మి తనను మోసము చేసారని ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు

అంబేద్కర్ మహాపరినిర్వాన్ దివస్..

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ బి.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులనడుమ అంబేద్కర్ మహాపరినిర్వాన్ దివాస్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. డా. కె.ప్రభాకర్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్యం ప్రపంచంలో ఏ రాజ్యాంగానికి లేని పేరు ఈనాటికి భారతరాజ్యాంగానికి వున్నదని, ప్రపంచ మేధావులు తెలియచేస్తున్నారని, ఈ ఘనత మన భారత రత్న డా.భీమ్ రావు అంబేద్కర్ దేనని పేర్కొన్నారు. రాజ్యాంగనిర్మాణంలో తన ఆరోగ్యాన్ని సహితం లెక్కచేయకుండా వ్రాసారని, భారత రాజ్యాంగం కేవలం చట్టపరమైన పుస్తకపత్రం కాదని, ప్రతి పౌరుడికి న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వాన్ని నిర్ధారించే మార్గదర్శకశక్తి పొందుపరిచారని తెలిపారు. డా॥బి. గోపాల్ నాయక్ మాట్లాడాతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమసమాజ స్థాపకుడు మహనీయుడు అని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, డా.ఎస్.చిట్టెమ్మ, ఎ.కిరణ్‌కుమార్, డా.బి.త్రివేణి, ఎస్.పావని, ఎం.భువనేశ్వరి, వి.హైమావతి, టి.సరస్వతి, బి.ఆనంద్, జి.ధనుంజయ, పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ 69వ వర్థంతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ప్రజలు, నాయకులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. బిఎస్పి ఇన్చార్జ్ షాకే వినయ్ కుమార్, ఎస్సీ జన సంఘం నాయకులు రాంప్రసాద్ కార్యదర్శి ధను, కర్ణాటక ఇన్చార్జ్ సాకే కుల్లాయప్ప పాల్గొని విగ్రహానికి పెద్ద ఎత్తున పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవాళికి స్వేఛ్ఛ ,సమానత్వం, న్యాయం వంటి హక్కులు అందించిన సృష్టికర్త అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నాయకులు, ఎస్సీ జన సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో కళాజ్యోతిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భూ దెప్పా, మాదిగ మండల అధ్యక్షులు సాకే నాగరాజు, నారాయణ, పూజారి పెద్దన్న, వారాదప్ప, టైలర్ శివ తదితరులు పాల్గొన్నారు. వైసీపీ ఎస్టీషియల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవరకొండ రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చౌడప్ప, నియోజకవర్గం అధ్యక్షులు నారాయణస్వామి, మండల అధ్యక్షులు కూనుతురు గోపాల్, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాడి తోట కృష్ణ? పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గజ్జల రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సాకే నారాయణస్వామి, మునిస్వామి, రూరల్ అధ్యక్షులు మొండి నాగేంద్ర, మల్లీనపల్లి వీర, సాకే నారాయణస్వామి పాల్గొన్నారు.

కాశి ప్రదీప్ యాదవ్‌కు ఫిడే 'నేషనల్ ఇన్‌స్ట్రక్టర్' బిరుదు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరానికి చెందిన కాశి ప్రదీప్ యాదవ్‌కి యువ చెస్ ప్రతిభ. ఫిడే (ఫిడేల్) బిరుదును నిర్వాహకులు ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ చెస్ అభివృద్ధి, శిక్షణ రంగంలో అందించిన సేవలను గుర్తిస్తూ ఈ గౌరవం లభించిందన్నారు.2025 ఆగస్టు 8-10 వరకు విజయవాడలో జరిగిన ఫిడేల్ ట్రైనర్స్' సెమినార్‌లో పాల్గొని అర్హత సాధించారన్నారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో నుంచి అంతర్జాతీయంగా సర్టిఫైడ్ చెస్ కోచ్‌గా నిలవడం జరిగిందన్నారు.చెస్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ప్రదీప్ యాదవ్ తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 07, డిసెంబరు 2025

పేట్రేగిపోతున్న ధరలు, కల్తీలు

- దిక్కు తోచని స్థితిలో పేద మధ్యతరగతి కుటుంబాలు
- కల్తీ పదార్థాలు తిని ఆసుపత్రి పాలు
- ప్రేక్షక పాత్రలో అధికారులు

విశాలాంధ్ర-చిలమత్తూరు: నియోజకవర్గ వ్యాప్తముగా ప్రజలకు అవసరమైన నిత్యవసరాలు ధరలతో పాటు కల్తీలు పేట్రేగిపోవడంతో పేద మధ్యతరగతి కుటుంబాలు కల్తీ పదార్థాలు భుజించి ఆసుపత్రి పాలవుతున్నారు. అధికారులు ఉదాసీనత కారణంగా నిత్యవసరాలు సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి ఇదే అదునుగా వ్యాపారుల పదార్థాలు కల్తీ మయంగా మారాయి దీంతో దిక్కు తోచని స్థితిలో మధ్య తరగతి కుటుంబాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయి ఈ కల్తీ పదార్థాల విషయంపై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలన చేసి చర్యలు తీసుకోవాల్సింది పోయి చోద్యం చూస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. నిత్యవసరాల ధరలు భారం కావడంతో సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారు. వీటికి తోడు కూరగాయ ధరలు అటుకెక్కి కూర్చున్నాయి అకాల వర్షం ప్రకృతి వైపరీత్యాల కారణంగా ధరలు అవసరాన్ని బట్టి పెరిగిపోయినాయి. అంతేకాక ప్రజలకు సరిపడే సరుకులు రాకపోవడంతో ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పేద మధ్యతరగతి జీవనశైలి పెను బారముగా మారింది. ఈ తరుణంలో మధ్యవర్తులు దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. రైతులు ఎండా గాలి వాన అనక రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడి పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధరలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక ఉప్పు కారం నుండి తినే నెయ్యి వరకు కల్తీమయంగా మారుతున్నాయి నిత్యావసరాలు తయారీదారులు వినియోగదారుల ఆరోగ్యాన్ని మరచి పదార్థాలు కల్తీ చేసి మరీ సొమ్ము చేసుకుంటున్నారు ఫాస్ట్ ఫుడ్, హెూటల్స్, బేకరీలు, దుకాణాలు తదితరముల సెంటర్లలో స్వీట్లు తదితర పదార్థాల తయారీ సమయంలో వాటికి రంగులు ఆకర్షణీయంగా కనబడేందుకు మెటానిల్ అనే కెమికల్ వాడుతున్నట్లు సమాచారం, వాటిని ఆహారంగా స్వీకరించిన వారికి జీర్ణ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని క్యాన్సర్ బారిన పడే ప్రమాదం పొంచి ఉంటుందని సమాచారం, ఆ పదార్థాలతో అంత ప్రమాదం అని తెలిసినను ఆ తయారీదారులకు పట్టడం లేదు ముఖ్యముగా పాలు నెయ్యి నూనెల కల్తీలతో క్యాన్సర్ తదితర రోగాలు వస్తాయి, ఏది ఏమైనాప్పటికీ అధిక ధరలు కల్తీ పదార్థాలు కల్తీ నూనెల పై ఆయా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవలసినప్పటికీ ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి, కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని ప్రజల ఆరోగ్యం పై దృష్టి సారించి ధరలు నియంత్రించి కల్తీలు పని పట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు మేధావులు చర్చించుకుంటున్నారు.

తహసీల్దార్ కళ్యాణ్ చక్రవర్తిని సన్మానించిన చంద్రశేఖర్

విశాలాంధ్ర - అగళి : ఇటీవల మడకశిర తహసీల్దార్గా బాధ్యతలు తీసుకొన్న కళ్యాణ్ చక్రవర్తిని శనివారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ ఎస్ చంద్రశేఖర్ జిల్లా కార్యవర్గ సభ్యులు సి ఎల్ లింగప్ప తిప్పేస్వామి తిప్పేస్వామి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీశైలం మురళీకృష్ణ

విశాలాంధ్ర-బుక్కపట్నం: సత్యసాయి తాలూకా ఏపీ ఎన్జీవో అసోసియేట్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం పుట్టపర్తి లో జరిగిన ఏపీ ఎన్జీవో ఎన్నికలలో ఎన్జీవో అసోసియేట్ ప్రెసిడెంట్గా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో ఉద్యోగుల, సిబ్బంది సంక్షేమానికి, హక్కులకు కాపాడడానికి శక్తివంచన లేకుండా కృషి చేసి, ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుతానని తెలిపారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మాధవ్కు, సత్య సాయి జిల్లా నూతన అధ్యక్షులు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. బుక్కపట్నం ప్రాథమిక కేంద్రం వైద్య అధికారులు, సిబ్బంది మురళీకృష్ణను అభినందించారు.

యాడికి కాలువకు నీటిని విడుదల చేయండి

విశాలాంధ్ర-యాడికి: యాడికి కాలువకు నీరు వదలాలని తాడిపత్రిలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డికి యాడికి మండలం టిడిపి నాయకులు, రైతులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సంవత్సరం తుంగ భద్ర డ్యామ్లో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని యాడికి కాలువకు నీళ్లు విడుదల చేస్తే మండలమంతా సస్యశ్యామలమవుతుందని రైతులు తెలిపారు. అంతేకాకుండా బోరు బావుల్లో నీటిమట్టం పెరిగి రైతులకు ఉపయోగపడతాయని తెలిపారు. స్పందించిన అస్మిత రెడ్డి అధికారులతో మాట్లాడి నీరు విడుదల చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పరిమి శ్రీహరి, రూపునేని రాజశేఖర్, నరసింహ చౌదరి రైతులు రమణయ్య, వెంకట్ నాయుడు, శివప్రసాద్ నాయుడు, సుబ్బ నరసింహులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి లక్షణా పూజా

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కేశవ నగర్లో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో గురు స్వామి విజయ్ కుమార్,ఆలయ అధ్యక్షులు బండపల్లి జయప్రకాష్, అయ్యప్ప మాల ధారణ భక్తాదుల ఆధ్వర్యంలో ఘనంగా లక్షణార్చన పూజను వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, భజనలు నడమ నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి విజయకుమార్ ఆలయ అధ్యక్షుడు బండ్లపల్లి జయప్రకాష్ మాట్లాడుతూ ఆలయంలో 600మందికి పైగా కన్య స్వాములచే ఈ లక్షార్చన పూజ అంగరంగ వైభవంగా అందరి సహకారంతో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, భక్తి మార్గంలో ఉందని తెలిపారు. తొలుత అయ్యప్ప విగ్రహానికి ప్రత్యేక పూజలతో పాటు వివిధ పూలమాలతో అలంకరించడం జరిగిందని తెలిపారు. అనంతరం గణపతి, నవగ్రహ, శాంతి హెూమాలు నిర్వహించామన్నారు. అయ్యప్ప విగ్రహానికి నిర్వహించిన అలంకరణ, లక్షణార్చన పూజ విశేషంగా భక్తాదులను ఆకట్టుకుందని తెలిపారు. ఈనెల ఏడవ తేదీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం కార్యక్రమం సాయంత్రం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఐదువేల మందికి పైగా భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 5,000 మంది అయ్యప్ప మాల ధారణ శిష్య బృందం పాల్గొన్నారు.

నా స్థలాన్ని కాపాడండి : రత్న శేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: తన స్థలం వివాదం కోర్టులో ఉందని కాని నాస్థలాన్ని ఆక్రమించి కాంపౌండ్ గోడ కట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని బాధితుడు రత్నశేఖర్రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడు రత్నశేఖర్రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని చక్రవర్తి థియేటర్ సమీపంలోనున్న రత్నశేఖర్రెడ్డికి చెందిన స్థలం వెనుక నివసిస్తున్న ఓంప్రకాష్ తన స్థలంలోని కొంత భాగాన్ని ఆక్రమించి కాంపౌండ్ గోడ కట్టేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఈ స్థలం విషయంపై ధర్మవరం కోర్టులో కేసు కూడా వేశాను. కాని ఓంప్రకాష్ అనే వ్యక్తి దౌర్జన్యంగా నన్ను బెదిరించి నా స్థలంలో కాంపౌండ్ గోడ కట్టేందుకు 10 మంది కూలీలను పిలుచుకొని వచ్చి కట్టిస్తున్నాడు అని తెలిపారు. ఈ విషయంపై వన్ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి గోడ కట్టనివ్వకుండా నిలిపివేశారు అని తెలిపారు. కాని ఓంప్రకాష్ తరచూ నన్ను బెదిరిస్తూ నా స్థలంలో దౌర్జన్యంగా కాంపౌండ్ గోడ కట్టేందుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తూ నన్ను మనోవ్యాధికి గురి చేస్తున్నారని తెలిపారు. పోలీసులు, ప్రభుత్వ అధికారులు స్పందించి నా స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించేందుకు చూస్తున్న ఓంప్రకాష్ను పై చర్యలు తీసుకొని కోర్టులో కేసు పూర్తి అయ్యేవరకు కాంపౌండ్ గోడ కట్టనివ్వకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఫిడే 'నేషనల్ ఇన్స్ట్రక్టర్' బిరుదు పొందిన కాశి ప్రదీప్ యాదవ్



విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరంకు చెందిన కాశి ప్రదీప్ యాదవ్కి యువ చెస్ ప్రతిభ. ఫిడే (ఫిడేల్) అధికారిక ధృవీకరణతో ఈ బిరుదు ప్రదానం నిర్వాహకులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రదీప్ యాదవ్ ఫిడేల్ (ఐడి: 25684639.) చెస్ అభివృద్ధి, శిక్షణ రంగంలో అందించిన సేవలను గుర్తిస్తూ ఈ గౌరవం లభించింది అని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాల చెస్ కోచింగ్ అందించగలిగిన అర్హతకు ఈ టైటిల్ సంకేతం అని అన్నారు. 2025 ఆగస్టు 8-10 వరకు విజయవాడలో జరిగిన ఫిడేల్ ట్రైనర్స్' సెమినార్లో పాల్గొని ఈ అర్హత సాధించడం జరిగిందన్నారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో నుంచి అంతర్జాతీయంగా సర్టిఫైడ్ చెస్ కోచ్గా నిలవడం జరిగిందన్నారు. చెస్లో 10 ఏళ్ల అనుభవం, కోచింగ్లో 4ం ఏళ్ల అనుభవం కలదని తెలిపారు. స్థానికంగా చెస్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ప్రదీప్ యాదవ్ తెలిపారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - గుమ్మగట్ట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతిని స్థానిక బీటీపీ రోడ్డు నందు సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దుర్గన్న మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. బడుగు బలహీన వర్గాలకే కాక ప్రతి ఒక్కరికి ఆయన చూపిన దిశా నిర్దేశం ఒక గీటురాయి వంటిదని, ఇటువంటి మహామనిషి మన దేశంలో పుట్టడం భారతజాతికి గర్వకారణమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలు పాటించి భారతావని ప్రతిష్టను మరింతగా ఇనుమడింపజేయాలని కోరారు. నాయకులు ఉలిగప్ప, తిప్పేస్వామి, నాగరాజులు పాల్గొన్నారు.

భారతరత్నగా కీర్తించబడుతున్న వ్యక్తి అంబేద్కర్

విశాలాంధ్ర-గుంతకల్లు: భారతదేశానికి భారతరత్నగా కీర్తించ బడుతున్న మహెూన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా శనివారం కసాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమంను ఎమ్మార్పీఎస్ ఆధ్వరంలో నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా, అధ్యక్షులు పారా రాఘవేంద్ర,పౌరహక్కుల సంఘం అనంతపురం జిల్లా నాయకులు వి.ఆదినారాయణ ,గుంతకల్ మండల మాజీ అధ్యక్షులు జి.ఆంజనేయులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలో శనివారం టిడిపి కన్వీనర్ శ్రీనివాసులు, కోఆర్డినేటర్ రంగారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, లక్ష్మీనారాయణ యాదవ్, తదితరులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కూటమి నాయకులు కార్యకర్తలు, వైసీపీ నాయకులు కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రంథాలయశాఖ మల్లికార్జున, తదితర ప్రభుత్వ కార్యాలయంలో ఆయన వర్ధంతి నిర్వహించారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-రొళ్ల: భారత రాజ్యాంగ నిర్మాత,సామాజిక సమత్వానికి అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన భారతరత్న డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ వర్తింతిని ఎమ్మార్పీఎస్ మరియు తెదేపా నాయకులు కుంచిటిగా వక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,తెదేపా మండల కన్వీనర్ జి.కె ఈరన్న,ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అలుపనపల్లి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ నాయకుడు యరగుంటప్ప,సింగల్ విండో డైరెక్టర్ భరత్,ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ,వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగభూషణ,నియోజకవర్గ జనసేన సమన్వయకర్త రంగస్వామి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి హులికుంట పంచాయితీ అధ్యక్షులు నారాయణప్ప నియోజకవర్గ తెలుగు యూత్ ఉపాధ్యక్షులు తూబినకుంట నాగేంద్ర,అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని రొళ్ల,కాకి గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ?డా.బి.ఆర్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు,ఆయన ఒక యుగకర్త జ్ఞానజ్యోతి,సమానత్వ సిద్ధాంతానికి ప్రతీక. రాజ్యాంగ నిర్మాతగా ఆయన అందించిన రాజ్యాంగం మన దేశానికి ఆత్మ.ప్రతి పౌరుడికి స్వేచ్ఛ,సమానత్వం న్యాయాన్ని అందించిన మహనీయుడు సామాజిక విప్లవకారుడిగా అంటరానితనం కులవివక్ష అనే చీకట్లను పారద్రోలి,కోట్లాది మంది అణగారిన ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన ఆశాదీపం. అని కొనియాడారు.

సత్యనారాయణ పూజలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - అగళి : రోళ్ల మండలం టీడీపీ సీనియర్ నాయకులు శేఖర్ జయలక్ష్మి దంపతులు నిర్వహించిన సత్యనారాయణ స్వామి పూజాకార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాన్ని పొందారు. ఈసందర్భంగా శేఖర్ జడ్పీటీసీ ఉమేష్,కన్వీనర్ తిప్పేస్వామి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కేంచప్ప, మాజీ మండల ప్రధాన కార్యదర్శి,జయప్ప,మాజీ ఎంపీపీ నరసింహప్ప, క్లస్టర్ కో కన్వీనర్ శివన్న,టెక్నికల్ అసిస్టెంట్ ఈరన్న, తదితరులను శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఘనంగా అయ్యప్ప మండల పూజ

విశాలాంధ్ర-తలుపుల: మండల కేంద్రంలో అయ్యప్ప గుడి వద్ద అయ్యప్ప మాల వేసిన భక్తులు ఘనంగా మండల పూజ కార్యక్రమంలో భజన కార్యక్రమం నిర్వహించారు ఈ సందరేగా భక్తులు పాటు మండల ప్రజలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలుపుల మేజర్ పంచాయతీలో పురవీధుల్లో అయ్యప్ప స్వామి విగ్రహంతో ఊరేగింపు ఘనంగా జరిపారు. భక్తులు స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర - పరిగి : రాజ్యాంగ రచయిత, స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, పరిగి మండల కేంద్రంలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఎన్ ఎల్. మూర్తి నాయకులు, దివ్య ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, అడ్వకేట్ పరిగి వేణుగోపాలరావుతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజన నేతపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం లత్తవరం తాండ గ్రామానికి చెందిన వెంకటేష్ నాయక్పై లత్తవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప అకారణంగా దాడి చేశాడని దాడి చేసిన వ్యక్తిని పోలీసులు తక్షణమే అరెస్టు చెయ్యాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి, గిరిజన నేతలు తెలిపారు. శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ వైయస్సార్సీపి పార్టీకి చెందిన ఎస్సీ, ఎస్టీలపై పథకం ప్రకారం టిడిపి నాయకులు దాడులకు పాల్పడుతున్నారని దాడి చేసిన వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వారు మరింత రెచ్చిపోతున్నారని తెలిపారు. ఈ సంఘటనపై జిల్లా ఎస్పీని కూడా కలువనున్నట్లు వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో లత్తవరం తండాకి చెందిన గిరిజన నేతలు, వైసీపీ నాయకులు కొడికి గోవిందు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-బొమ్మనహల్: మండలంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రెవెన్యూ, మండల పరిషత్, వెలుగు కార్యాలయాలతో పాటు వివిధ పాఠశాలలోనూ అంబేద్కర్ చిత్రపటాల నుంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్, జూనియర్ అసిస్టెంట్ గౌరీ శంకర్, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, ఉపాధిహామీ ఈసీ నాగభూషణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలకు భరోసా ఇవ్వాలి

విశాలాంధ్ర - విడపనకల్లు: విడపనకల్లు మండలం మాలాపురం లోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవి)లో బాలికల చట్టాలు, వారికున్న అవకాశాలు పై శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి ఈ అరుణ కుమారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ కోఆర్డినేటర్ డా.బి.ఎన్.శ్రీదేవి అధ్యక్షత ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తులసి కేజీబీవి ప్రిన్సిపల్, వెంకట కుమార్ సోషల్ వర్కర్, అంగన్వాడీ సూపర్వైజర్స్ విజయకుమారి, పుష్పవతి, పద్మ ఇతర బోధనా సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం సురక్షితం

విశాలాంధ్ర-బెలుగుప్ప: గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోని ప్రసవం సురక్షితమని డాక్టర్ రవికుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని శిర్పి గ్రామంలో శనివారం గర్భవతులకు వైద్య కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గర్భవతులకు బీపీ షుగర్ పరీక్షించి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గర్భవతులు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోని ప్రసవాలు అయితేనే తల్లి బిడ్డ సురచితంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్, హెల్త్ సూపర్వైజర్ ఏఎన్ఎంలు ఏఎన్ఎం. రుక్మిణి, ఎమ్ ఎల్ పి హెచ్ భార్గవి హెల్త్ అసిస్టెంట్లు గోవిందరాజులు, అంగన్వాడి వర్కర్స్, అనసూయమ్మ, కవిత, ఆశ వర్కర్ ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్కు ఘన నివాళి

విశాలాంధ్ర-కూడేరు: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్కు సిపిఐ,సిపిఎం, సిపిఐ (ఎమ్ఎల్)న్యూ డెమోక్రసీ ఎంఆర్పిఎస్ తదితర నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

వైభవంగా లక్ష్మీ నరసింహుడికి రుద్రాభిషేకం

విశాలాంధ్ర-అమరాపురం: మండల సరిహద్దు ప్రాంతంలో నిడుగల్లు క్షేత్రం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం. శనివారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి తెల్లవారుజాము నుండి రుద్రాభిషేకం, అభిషేకం, కుంకుమార్చన, ప్రాకారోత్సవం పంచామృత అభిషేకం, వివిధ రకాల పూజలు, ప్రధాన అర్చకులు హరీష్ బట్టలు నిర్వహించారు. భక్తులు తెచ్చిన పూలలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామిని అలంకరణ చేసి మహా మంగళహారతి తీర్థప్రసాద్ వచ్చిన భక్తాదులకు అందజేశారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అమరాపురం చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి మొక్కుబడులు తీర్చుకున్నారు.

కృష్ణమ్మకు జలహారతి

విశాలాంధ్ర-గుడిబండ: మడకశిర నియోజకవర్గంలోని అమరాపురం చెరువు కు నీళ్లు నింపుతున్న క్రమంలో జమ్మలబండ గ్రామం సమీపంలో హంద్రీనీవా కాలువలో ప్రవహిస్తున్న కృష్ణ జలాలకు జలహారతి కార్యక్రమం టిడిపి మండల ప్రధాన కార్యదర్శి జంబలబండ మాజీ సర్పంచ్ శ్రీనాథ్ మూర్తి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణమ్మ జలాలు మా ప్రాంతంలో ప్రవహించడం చాలా సంతోషంగా ఉందని కృష్ణమ్మ జలాలు ప్రాంతానికి తీసుకురావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాజ్ పెయి విగ్రహావిష్కరణకి మంత్రికి ఆహ్వానం

విశాలాంధ్ర-పెనుకొండ: ధర్మవరం పట్టణంలో ఈనెల 11వ తేదీ భారతరత్న భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మని శనివారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆహ్వానించిన శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ బీజేపీ నాయకులు. డాక్టర్ గోపీనాథ్, వేదవ్యాస్, రామకృష్ణ, మమత,లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన గౌస్ సాహెబ్

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న గౌస్ సాహెబ్కు డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి రావడంతో శనివారం ఆయన వజ్రకరూరు మండలానికి గ్రామ, వార్డు సచివాలయ నిర్వహణకు అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ వజ్రకరూరు మండలంలోని గ్రామ మరియు వార్డు సచివాలయాల్లో పారదర్శకంగా పనులు జరిగే విధంగా ప్రజల యొక్క సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు, సచివాలయ సిబ్బంది బాధ్యతలు స్వీకరించిన గౌస్ సాహెబ్కు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు.

ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

విశాలాంధ్ర-బొమ్మనహల్: ఎమ్మార్పీ ధరలకే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, రైతులకు విక్రయించాలని, ప్రతి రైతుకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని ఇంటర్నల్ స్క్వాడ్ ఉరవకొండ ఏ డి ఏ సత్యనారాయణ ఎరువుల దుకాణదారులకు ఆదేశించారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎరువుల దుకాణాలను ఆయన అగస్మికంగా తనిఖీ చేశారు. అనుమతి లేని ఎరువులను విక్రయిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని డీలర్లకు సూచించారు. రబీ సీజన్ కు ఎరువుల నిల్వలు అందుబాటు పై ఆరా తీశారు. ఒకే రైతుకు అవసరం మించి యూరీయా అమ్మిన, ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే ఎరువుల దుకాణాలపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికుమార్ పాల్గొన్నారు.

శ్రీనిధి వాల్ పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యాడికి: తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి నివాసంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి డిఆర్డిఏ కార్యదర్శి వీరాస్వామి యాడికి మండలం టిడిపి నాయకులతో కలిసి శ్రీనిధి వాల్ పోస్టర్ను శనివారం విడుదల చేశారు. ఈ సందరేగా వీరాస్వామి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు శ్రీనిధి డ్వాక్రా లోన్లను ప్రతి మహిళ వినియోగించుకోవాలని తెలిపారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని మహిళలు, శ్రీనిధి లోన్ను వినియోగించుకోవాలని తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పరిమి శ్రీహరి, రూపునేని రాజశేఖర్, నరసింహ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఆర్.వీణ

విశాలాంధ్ర-ఉరవకొండ: జాతీయ స్థాయిలో జరిగే ఖోఖో పోటీలకు వజ్రకరూరు మండలం చిన్న హెూతూరు ప్రభుత్వ హైస్కూల్ నందు 8వ తరగతి చదువుతున్న ఆర్. వీణ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, పిడి ప్రభాకర్ తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గత నెల 28, నుంచి 30 కొరకు అనకాపల్లి జిల్లా లంకెలపాలెంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్14 ఖోఖో బాలికల విభాగంలో అనంతపురం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆర్.వీణ అత్యధిక ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ జాతీయ క్రీడా పోటీలు 2026 జనవరిలో రాజస్థాన్లో జరుగుతాయని జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు వీణ ప్రాతి నిధ్యం వహిస్తుందని తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న సోషల్ ఉపాధ్యాయులు నారాయణ స్వామి, ప్రత్యేకంగా జాతీయ స్థాయికి ఎంపికైన వీణాను అభినందించి వారికి స్పోర్ట్స్ కిట్ స్పాన్సర్ చేశారు. మిగతా ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు గ్రామపెద్దలు అందరూ అమ్మాయిని అభినందించారు.

వర్ధంతి సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండలం రాయలచెరువు గ్రామం లోని లీలావతి వృద్ధాశ్రమంలో శనివారం రాయల చెరువు గ్రామానికి చెందిన కోనాపురం లక్ష్మీరంగడు ప్రథమ వర్ధంతి సందర్భంగా అతని భార్య రామ లక్ష్మమ్మ కుమారులు సురేష్ బాబు, రాజేష్ బాబు, కుమార్తె హరిణి బంధుమిత్రులతో కలిసి ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి ఆశ్రమంలోని వృద్ధులు వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ సర్పంచ్ను పరామర్శించిన మాజీ ఎంపీ

విశాలాంధ్ర-శెట్టూరు: యాటకల్లు మాజీ సర్పంచ్ రామదాసు ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య శనివారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. రామదాసు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నాడు వైద్యులు సూచించిన సలహాలు, చికిత్స వివరాలపై ఆరా తీశారు. రామదాసు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల తోడు ఉంటుందని భరోసా కల్పించాడు. ఈ పరామర్శలో మండల కన్వీనర్ ఎమ్మెస్ రాయుడు, ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామ భీమప్ప మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ దొడగట్టు నారాయణ, కైరేవు సర్పంచ్ గంగాధర స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంజన్నకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహల్: మండలంలో ప్రసిద్ధిగాంచిన నేమకల్ ఆంజనేయస్వామికి శనివారం ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పుష్పాలంకరణ, ఆకు పూజ, పంచామృత అభిషేకం, కుంకుమార్చన, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త శ్రీనాథ్, అన్నదాన కమిటీ చైర్మన్ తిప్పేస్వామి, ఆలయ సిబ్బంది ఓబన్న, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కు ఘన నివాళులు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం హైస్కూల్లో ఉన్న డాక్టర్ బాబా అంబేద్కర్ విగ్రహానికి మందకృష్ణ ఎమ్మార్పీఎస్ టీం ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాడికి సర్పంచ్ పందు శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు, అధికార ప్రతినిధి చిరంజీవి, ప్రధాన కార్యదర్శి జానకి రాముడు,గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు, ఎమ్మార్పీ సీనియర్ నాయకులు నరసింహులు, సూర్యుడు,వెంకటరాముడు, రామాంజనేయులు, కుళ్లాయప్ప, నాగార్జున, సుబ్బరాయుడు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-కణేకల్లు: కణేకల్ పట్టణంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం యొక్క చెయ్యి ధ్వంసం చేసిన నేపథ్యంలో వైసీపీ నాయకులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. రాయదుర్గం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైయస్సార్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన విశ్వనాథ్ రెడ్డి, ప్రశాంతంగా ఉన్న రాయదుర్గం నియోజకవర్గం ప్రాంతంలో విగ్రహ ధ్వంసం వంటి చర్యలు సృష్టించే ప్రయత్నాలు ఇవి అని తీవ్రంగా ఖండించారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

బీఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడు



విశాలాంధ్ర- గాండ్లపెంట: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజానికి ఆదర్శప్రాయుడని ఎంపీడీవో రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అసమానతలను నిర్మూలించడంలో అంబేద్కర్ నిరంతర కృషి చేశారని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కరేనని అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పద్మనాభరెడ్డి, ఏపీవో చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.